PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 08-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 63 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



## ఫిరాయింపు కేసులో ఎమ్మెల్యేల విచారణ
# కొత్త దశలోకి

**పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ**

**తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ విచారణకు హాజరు**

**పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై న్యాయవాదుల ప్రశ్నల వర్షం**

**తదుపరి విడతలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీల విచారణకు.**

**ఈ నెల 12, 13న మిగతా ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్**

హైదరాబాద్, నవంబర్ 7: బీఆర్ఎస్ నుంచి అధికార పార్టీకి మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పదిమంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మలివిడత విచారణ ప్రారంభించారు. ఈ దశలో నలుగురు ఎమ్మెల్యేల కేసులు విచారణకు వచ్చాయి. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ హాజరై తమ వాదనలను సమర్పించారు. పిటిషనర్లుగా ఉన్న

(మిగతా 2వ పేజీలో)

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రతిష్టకు పరీక్ష: సీఎం రేవంత్

**ఈ ఉపఎన్నిక మా పార్టీ గౌరవానికి సంబంధించినదిబీ నిర్లక్ష్యం అస్సలు ఉండకూడదు**

**ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలవాలిబీ ప్రజలతో మా హామీలను మళ్లీ గుర్తు చేయాలి**

**బీఆర్ఎస్, బీజేపీ వ్యాపింపజేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి**

**అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**సర్వేలు మనకే అనుకూలంగా ఉన్నాయిబీ విజయం ఖాయం**

హైదరాబాద్, నవంబర్ 7: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పార్టీ ప్రతిష్టను నిర్ణయించే పరీక్షగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ ఎన్నికలో ఏ క్షణం కూడా అలసత్వం ప్రదర్శించకూడదని ఆయన మంత్రులు, కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేశారు. తన నివాసంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు, నియోజకవర్గ బాధ్యతలున్న నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి విడిగా చర్చించారు. ప్రతి ఓటరును చేరుకోవాలని, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని ఆయన సూచించారు. "ఇది కేవలం స్థానిక పోటీ కాదు ు కాంగ్రెస్ పాలనకు నమ్మకాన్ని ప్రదర్శించే అవకాశం," అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ మరియు బీజేపీ వ్యాప్తి చేస్తున్న అపనిందలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. రెండు నెలల్లోనే రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, రుణమాఫీ, మహిళా సంఘాల ఆర్థిక పథకాలు, సన్న బియ్యం పంపిణీ వంటి చర్యలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. "మన హామీలు మాటల్లో కాదు, పనుల్లో కనబడాలి. ప్రజలు మనం చేసినదాన్ని గుర్తించాలి," అని సీఎం రేవంత్ అన్నారు. వివిధ సంస్థల సర్వేలు, నిఘా నివేదికలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని

(మిగతా 2వ పేజీలో)





## జూబ్లీహిల్స్ పోటీలో మా గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

**జూబ్లీహిల్స్‌లో ప్రజాభిప్రాయం పూర్తిగా మా వైపే ఉంది**

**ఈ ఎన్నిక తీర్పు కాదు, కానీ బీజేపీ శక్తిని చూపిస్తుంది**

**బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో మా పార్టీకి సంబంధం లేదు**

**సీఎం రేవంత్ వ్యక్తిగత విమర్శలతో దిగజారారు**

**హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం పెద్ద నిధులు ఇస్తోంది**

హైదరాబాద్, నవంబర్ 7: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజా మద్దతు పూర్తిగా బీజేపీ పక్షాన ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పోటిని ప్రభుత్వంపై ప్రజా తీర్పుగా కాకుండా, పార్టీ బలాన్ని అంచనా వేసే సందర్భంగా చూడాలని ఆయన సూచించారు. తాజా ఎన్నికల్లో బీజేపీ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో పరిమిత సీట్లు సాధించినప్పటికీ, లోక్‌సభలో సమాన శాతం స్థానాలు గెలిచామని గుర్తుచేశారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఆ రాజకీయ మార్పుకు ఉదాహరణలని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో భవిష్యత్తులో ఎటువంటి పొత్తు ఉండదని స్పష్టంచేస్తూ, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్‌ల మధ్య

(మిగతా 2వ పేజీలో)

# బిహార్‌లో తొలి దశలో 64.66 శాతం పోలింగ్

**రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని రికార్డు స్థాయి ఓటింగ్**

**మహిళా ఓటర్ల భారీ భాగస్వామ్యం**

**ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**




పట్నా, నవంబర్ 7: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఓటర్ల ఉత్సాహం రికార్డులు బద్దలు కొట్టింది. ఎన్నికల సంఘం ప్రకారం, ఈ దశలో 64.66 శాతం పోలింగ్ నమోదై రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా నిలిచింది. 18 జిల్లాల్లోని 121 స్థానాల్లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పండుగ వాతావరణంలో ఓటింగ్ సాగింది. మొత్తం 3.75 కోట్ల ఓటర్లలో సగం కంటే ఎక్కువ మంది తమ హక్కును వినియోగించారు. మహిళలు పెద్ద ఎత్తున

(మిగతా 2వ పేజీలో)



## చొరబాటుదారులపై అనవసర మమకారంతో కాంగ్రెస్-ఆర్జేడీ

**ఓటు బ్యాంకు కోసం సంప్రదాయాలను అవమానిస్తున్నారంటూ విమర్శ**

**అభివృద్ధి బిహార్‌లో కనిపించే స్థాయికి చేరిందని వ్యాఖ్య**

**"ఎన్డీయే మళ్లీ రావాలంటే ప్రజలు ఆలోచించి ఓటేయాలి": మోదీ పిలుపు**

**ప్రతిపక్షాల అవినీతి, కుటుంబాధార రాజకీయాలపై ఘాటైన వ్యాఖ్యలు**

భాగల్పూర్, నవంబర్ 7: బిహార్‌లో ఎన్నికల ప్రచారం వేడెక్కిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి దేశ భద్రత కంటే చొరబాటుదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆయన ఆరోపించారు. బిహార్‌లోని భాగల్పూర్, అరారియా జిల్లాల్లో గురువారం జరిగిన సభల్లో మోదీ మాట్లాడుతూ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సంప్రదాయాలను త్యజిస్తున్నారని విమర్శించారు. అయోధ్య రామాలయాన్ని ఇప్పటివరకు దర్శించని నాయకులు నిశాద్‌రాజ్, మాత శబరి, మహర్షి వాల్మికి వంటి పవిత్ర క్షేత్రాలను కూడా విస్మరించారని ఆయన తెలిపారు. విపక్షాలు వెనుకబడిన వర్గాల పట్ల ద్వేషభావంతో వ్యవహరిస్తున్నాయని మోదీ ఆరోపించారు. "జంగిల్‌రాజ్ పాలనలో బిహార్ వెనుకబడింది. ఆ కాలంలో అభివృద్ధి శూన్యంగా మారింది. నేడు రహదారులు, వంతెనలు, విద్యా సంస్థలు నిర్మాణమవుతున్నాయి. ఈ ప్రగతిని కొనసాగించాలంటే ఎన్డీయేను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి," అని ప్రధాని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ, చొరబాటుదారుల సమస్య దేశ భద్రతకు పెద్ద సవాలుగా మారిందని హెచ్చరించారు. "వారిని ప్రోత్సహించడం ప్రజల పట్ల అన్యాయం. అక్రమంగా వచ్చినవారిని

(మిగతా 2వ పేజీలో)

# కేటీఆర్ వలనే మాగంటి మృతి


**"గోపీనాథ్ తల్లి మాటలే చెబుతున్నా" కేంద్రమంత్రి బండి సంజయ్**

**రేవంత్ రెడ్డి దమ్ముంటే సమగ్ర విచారణ జరిపించాలంటూ సవాల్**

**సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేస్తారని విమర్శ**

**కవితకు "తండ్రి బాగోగులు చూసుకో" అంటూ బండి సూచన**

**రోడ్ షో అనుమతిపై వివాదం - చివరికి పోలీసులు ఓకే**



హైదరాబాద్, నవంబర్ 7 : మాగంటి గోపీనాథ్ మరణానికి కేటీఆర్‌నే బాధ్యుడని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది గోపీనాథ్ తల్లి స్వయంగా చేసిన వ్యాఖ్యేనని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని బండి డిమాండ్ చేశారు. గురువారం రాత్రి బోరబండలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ, 'కేసీఆర్ మూరు?డైతే ఆయన కుమారుడు మరింత మూరు?డు. సీఎం పదవి కోసం కేటీఆర్ ఏమైనా చేయగలడు'' అని అన్నారు. తండ్రి పట్ల ప్రేమ చూపాలని ఎమ్మెల్సీ కవితకు సూచిస్తూ, "కవితక్కా అప్పుడప్పుడు తండ్రిని చూసుకుంటూ ఉండు'' అని అన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఫామ్‌హౌస్ వరకు

(మిగతా 2వ పేజీలో)



## క్రికెట్ క్రీడాకారిణి అరుంధతి రెడ్డికి శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం

మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి ప్రపంచ మహిళా వరల్డ్ క్రికెట్ కప్ గెలుపులో తన వంతు కృషిచేసిన తెలంగాణ మహిళా క్రికెట్ క్రీడాకారిణి అరుంధతి రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు క్రీడా శాఖ తరపున గురువారం శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం పలికిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి.



## అరెస్ట్ చేస్తే కారణం నాకు రాతపూర్వకంగా చెప్పాలి: సుప్రీంకోర్టు

**ప్రతి అరెస్టుకూ రాతపూర్వక వివరాలు తప్పనిసరి -సర్వోన్నత న్యాయస్థానం**

**నిందితునికి అర్థమయ్యే భాషలో వివరించడం కచ్చితమని స్పష్టం**

**చట్టపర నిబంధనలు, నేరాల వివరాలు వెంటనే తెలియజేయాలి**

**మౌఖికంగానైనా చెప్పకపోతే అరెస్టు చెల్లదని హెచ్చరిక**

# మేడిగడ్డను వెంటనే పునరుద్ధరించండి, లేకపోతే బ్లాక్‌లిస్ట్ చేస్తాం: నీటిపారుదల శాఖ

**ఎల్ అండ్ టీ-పీఈఎస్ జాయింట్ వెంచర్‌కు ప్రభుత్వం తుది అల్టిమేటం**

**మరమ్మతులపై స్పందించకపోతే భవిష్యత్ టెండర్లలో నిషేధం**

**డిపాజిట్లు, పెండింగ్ బిల్లులు సైతం జప్తు చేస్తామని హెచ్చరిక**

**2023 అక్టోబర్‌లో కుంగిపోయిన 7వ బ్లాక్‌పై తీవ్ర ఆందోళన**

**5 నోటీసుల తరువాత కూడా చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శ**



హైదరాబాద్, నవంబర్ 7: మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణలో ఆలస్యం చేసిన ఎల్ అండ్ టీ–పీఈఎస్ జాయింట్ వెంచర్‌పై రాష్ట్ర నీటిపారుదల శాఖ సీరియస్‌గా స్పందించింది. తక్షణమే మరమ్మతులు ప్రారంభించకపోతే సంస్థను బ్లాక్‌లిస్ట్ చేయడంతోపాటు భవిష్యత్ టెండర్లకు అనర్హం చేయాలని హెచ్చరిక జారీ చేసింది. అదనంగా సంస్థకు ప్రభుత్వం వద్ద ఉన్న డిపాజిట్లు, పెండింగ్ బిల్లులను జప్తు చేసే అవకాశముందని స్పష్టం చేసింది. రామగుండం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నవంబర్ 3న ఈ మేరకు లేఖ రాసి, వారంలోగా స్పందించాలని ఆదేశించారు. 2023 అక్టోబర్ 21న బరాజ్‌లోని ఏడవ బ్లాక్ కుంగిపోవడం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. పునరుద్ధరణ చర్యల కోసం ప్రభుత్వం పదేపదే కోరినా స్పందన రాకపోవడం పట్ల అధికార యంత్రాంగం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2016లో రూ. 2,591 కోట్ల అంచనాతో ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు, అదనపు పనుల కారణంగా రూ. 4,613 కోట్లకు పెరిగింది. 24 నెలల గడువులో పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ పనులు నిలిచిపోయాయి. ఇంతవరకు ఐదు నోటీసులు ఇచ్చినా ఎల్ అండ్ టీ స్పందించలేదని, అదనపు పనులు పూర్తి చేయకుండానే వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ తీసుకున్న సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అధికారులు విమర్శించారు. అనుభవం కోసం మాత్రమే జారీ చేసిన సర్టిఫికెట్‌ను స్వీయ రక్షణగా చూపడం అన్యాయమని లేఖలో పేర్కొన్నారు. "ప్రాజెక్టు పునరుద్ధరణ వ్యయం, నష్టాలను కంపెనీ నుంచే రికవరీ చేస్తాం," అని నీటిపారుదల శాఖ స్పష్టంచేసింది.

# కేటీఆర్ వలనే మాగంటి మృతి



పరిమితం చేసినవారు తామేనని గుర్తుచేశారు. అలాగే, రేవంత్ రెడ్డిపై కూడా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. "రాష్ట్రంలో ఏనుగు తినే వాడు పోయి, పీనుగులు పీక్క తినే వాడు వచ్చాడు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే, దానిపై ఎందుకు సీబీఐ విచారణ కోరడం లేదని ఆయన ప్రశ్నించారు. మజ్లిస్‌పై కూడా బండి సంజయ్ దూకుడు చూపించారు. "ఒవైసీ తెలంగాణను ఇస్లాం రాజ్యంగా మార్చాలని చూస్తున్నాడు. హిందువులు ఏకం కావాలి. జూబ్లీహిల్స్‌లో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం" అని తెలిపారు. "రేవంత్ కాంగ్రెస్‌లో టోపీ పెట్టుకుని నటుడు వేణుమాధవ్‌లా కనిపిస్తున్నాడు" అని వ్యంగ్యంగా అన్నారు. హిందూ మతం పట్ల తాను నిబద్ధుడని చెబుతూ, "నేను హిందువును టోపీ పెట్టి, దొంగ నమాజ్ చేసి ఇతర మతాలను కించపరచను" అని పేర్కొన్నారు. మజ్లిస్ గెలిస్తే ప్రజల భద్రత క్షీణిస్తుందని హెచ్చరించారు. "పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే, మహిళల మెడలలోని మంగళసూత్రాలకూ ప్రమాదం వస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. పహెల్గాం ఘటనను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదులు హిందువులను గుర్తించి చంపిన ఘటనలను ప్రజలు మరవకూడదన్నారు. చార్మినార్‌పై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని బండి స్పష్టం చేశారు. తొలుత బోరబండ రోడ్ షోకు అనుమతి లేదని ప్రచారం జరిగినా, బండి సంజయ్ "అనుమతి ఉన్నా, లేకపోయినా వస్తాను" అని ప్రకటించడంతో పోలీసులు చివరికి ర్యాలీకి ఓకే ఇచ్చారు.

# అరెస్ట్ చేస్తే కారణం నాకు రాతపూర్వకంగా చెప్పాలి: సుప్రీంకోర్టు

**ప్రతి అరెస్టుకూ రాతపూర్వక వివరాలు తప్పనిసరి -సర్వోన్నత న్యాయస్థానం**

**నిందితునికి అర్థమయ్యే భాషలో వివరించడం కచ్చితమని స్పష్టం**

**చట్టపర నిబంధనలు, నేరాల వివరాలు వెంటనే తెలియజేయాలి**

**మౌఖికంగానైనా చెప్పకపోతే అరెస్టు చెల్లదని హెచ్చరిక**

**తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాలకు పంపించాలని సుప్రీంకోర్టు ఆదేశం**



న్యూఢిల్లీ, నవంబర్ 7: దేశంలో ఆగమేఘాల మీద అరెస్టులు ఇక చెల్లవు. అరెస్ట్ సమయంలోనే నిందితునికి రాతపూర్వకంగా కారణాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేసులో పొందుపరిచిన చట్టాలు, నేరాల వివరాలు, వాటి సెక్షన్లు మొదలైన అంశాలు నిందితునికి అర్థమయ్యే భాషలో చెప్పాలని ఆదేశించింది. ముంబైలో జరిగిన బీఎండబ్ల్యూ ప్రమాద ఘటన కేసులో మిహిర్ రాజేశ్ షా పిటీషన్‌పై విచారణ చేపట్టి, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిన్ అగస్టీన్ జార్జ్ మాసీహ్‌ల ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(1) ప్రకారం అరెస్ట్ చేసే వెంటనే కారణాలు తెలియజేయడం వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాథమిక రక్షణ," అని జస్టిన్ మాసీహ్ పేర్కొన్నారు. మేజిస్ట్రేట్ ఎదుట రెండు గంటల్లోపు నిందితుడిని హాజరుచేస్తే తప్ప, అరెస్ట్ సమయంలోనే వివరాలు చెప్పాలన్నారు. ఒక వ్యక్తిని ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో అరెస్ట్ చేస్తే, అన్ని కేసులకు సంబంధించిన చట్టాలు, సెక్షన్లు వేర్వేరుగా రాతపూర్వకంగా ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. లిఖిత పద్ధతిలో వివరించలేని పరిస్థితుల్లో కనీసం మౌఖికంగానైనా చెప్పాలని, లేకపోతే ఆ అరెస్ట్ చెల్లదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. "నిందితునికి అర్థంకాని భాషలో వివరించడం లేదా సమాచారం ఇవ్వకపోవడం రాజ్యాంగంలోని 21, 22 అధికరణాలను ఉల్లంఘించినట్లే," అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి: ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

**రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని విజ్ఞప్తి**

**హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉందని ఫిర్యాదులో పేర్కొన్న బీఆర్ఎస్**

**పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని వెల్లడి**




కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది.

**రేవంత్ రెడ్డిపై**

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు**

ఎన్నికల ప్రచారం సమయంలో ముస్లింలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## జూబ్లీహిల్స్ పోటీలో మా గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

గోప్య అవగాహన కొనసాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఎంఐఎం కుట్రలతో బీజేపీ ఎదుగుదల అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారంలో వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారని, ప్రజల సమస్యలపై ఎటువంటి సమాధానం ఇవ్వడంలేదని మండిపడ్డారు. సంక్షేమ హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా, కేవలం మజ్లిస్ అనుకూలత కోసం ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ఇచ్చిన వాగ్దానాల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ క్యాలెండర్, మహిళలకు ఆర్థిక సహాయం, తక్కువ వడ్డీ రుణాలు, బంగారం పథకం, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ఎక్కడున్నాయో ప్రశ్నించారు. హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని కిషన్‌రెడ్డి వివరించారు. ఆర్.ఆర్.ఆర్. తొలి దశ నిర్మాణానికి రూ.15,627 కోట్ల ప్రాజెక్ట్ రూపకల్పన పూర్తైందని, త్వరలో కేబినెట్ ఆమోదం లభిస్తుందని తెలిపారు. నగరంలోని అంబర్‌పేట, ఉప్పల్, ఆరాంఘర్, కూకట్‌పల్లి%–%బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్లకు భారీ నిధులు కేటాయించినట్లు వివరించారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రతిష్టకు పరీక్ష: సీఎం రేవంత్



ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బృందాలు క్షేత్రస్థాయిలో బలంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ డివిజన్లలో ఉండి రోజువారీ ప్రచారం కొనసాగించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉదయం నుంచే ప్రజల మధ్య పర్యటించి, రాత్రివరకూ ప్రచారాన్ని కొనసాగించాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లిం, బీసీ ఓటర్ల మద్దతు కాంగ్రెస్‌కే వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "బస్తీల్లో ఉన్న ప్రతి ఓటరినీ చేరుకోవాలి ‌ు అదే మన విజయానికి మూలం," అని సీఎం స్పష్టం చేశారు.

## ఫిరాయింపు కేసులో ఎమ్మెల్యేల విచారణ కొత్త దశలోకి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, జగదీశ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రతివాదుల తరఫున న్యాయవాదులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పలు ప్రశ్నలు సంధించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణలో తెల్లం వెంకటరావుపై దాఖలైన పిటిషన్‌పై ప్రశ్నలు సాగాయి. పార్టీ అనుమతి లేకుండా పిటిషన్ దాఖలు చేశారా, ఫిరాయింపు ఆరోపణలు వ్యక్తిగతంగానే చేశారా అనే అంశాలపై వివేకానంద్ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. వివేకానంద్ సమర్పించిన ఆధారాలు సర్టిఫైడ్ కాపీలా అనే ప్రశ్నపై న్యాయవాదుల మధ్య చర్చ చోటుచేసుకుంది. అలాగే డాక్టర్ సంజయ్‌పై జగదీశ్‌రెడ్డి సమర్పించిన సాక్ష్యాలపై కూడా వాదోపవాదాలు జరిగాయి. శుక్రవారం జరిగే విచారణలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల పిటిషన్లు చర్చకు వస్తాయి. ఆ తర్వాత విచారణ తాత్కాలికంగా వాయిదా పడే అవకాశం ఉంది. ఈ నెల 12, 13 తేదీల్లో మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు ‌ు కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరుల కేసులు విచారణకు వస్తాయి. కడియం శ్రీహరి, దానం నాగేందర్ పిటిషన్లపై ఇంకా నిర్ణయం వెలువడాల్సి ఉందని వర్గాలు వెల్లడించాయి.

## బిహార్‌లో తొలి దశలో 64.66% పోలింగ్

పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీశారు. ముజఫర్‌పూర్, సమస్తీపూర్, వైశాలి జిల్లాల్లో 70 శాతానికి పైగా ఓటింగ్ నమోదై కొత్త రికార్డు సృష్టించాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంపై బిహార్ ప్రజల విశ్వాసం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మొత్తం 1,314 మంది అభ్యర్థులు ఈ దశలో బరిలో ఉన్నారు. చరిత్రలో ఇది బిహార్ ఎన్నికలలో అత్యధిక ఓటింగ్‌గా నిలవగా, 1951–52 ఎన్నికల్లో 42.6 శాతం మాత్రమే నమోదైంది. 2000లో 62.57 శాతం, 2020లో కోవిడ్ కారణంగా 57.29 శాతం మాత్రమే నమోదైంది. ఈసారి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ తర్వాత పోలింగ్ జరగడం గమనార్హం. తొలి దశలో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, తేజస్వీ యాదవ్ వంటి ప్రముఖులు ఓటు హక్కు వినియోగించారు. ఇక లఖీ సరాయ్‌లో ఉప ముఖ్యమంత్రి విజయ్‌కుమార్ సిన్హా కాన్వాయ్‌పై దాడి, బక్సర్ తదితర ప్రాంతాల్లో బహిష్కరణ ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే మొత్తం పోలింగ్ శాంతియుతంగానే ముగిసింది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ ఈ ఎన్నికల్లో తమ కూటమిదే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "పెనపై రొట్టెను తిరగేయకపోతే మాడిపోతుంది ‌ు ఇప్పుడు బిహార్ మారాల్సిన సమయం వచ్చింది" అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు.

## చొరబాటుదారులపై అనవసర మమకారంతో కాంగ్రెస్-ఆర్జేడీ

ఆదరించడం అంటే మన పౌరుల ప్రయోజనాలను త్యజించడమే," అని మోదీ ప్రశ్నించారు. బిహార్‌లో తొలి దశ ఓటింగ్ ఉత్సాహంగా సాగిందని ఆయన అభినందించారు. మహిళలు, యువత, వృద్ధులు అందరూ పెద్ద సంఖ్యలో ఓటు వేయడం ప్రజాస్వామ్య బలం అని పేర్కొన్నారు. "ఒక్క ఓటు దేశ దిశను నిర్ణయిస్తుంది," అని ఆయన అన్నారు. మోదీ మాట్లాడుతూ, "కాంగ్రెస్‌కి స్వయం సమృద్ధి, స్వదేశీ ఉత్పత్తులంటే ఆసక్తే లేదు. ప్రజా ప్రయోజనం కంటే కుటుంబ ప్రయోజనాలే ముఖ్యమని విపక్ష కూటమి చూపిస్తోంది. దేశంలో అవినీతి సంస్కృతికి మూలం కాంగ్రెస్, బిహార్‌లో అదే పాత్రను ఆర్జేడీ పోషిస్తోంది," అని ఘాటుగా విమర్శించారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**– సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. ఎం విజయ్ కుమార్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. ఎం విజయ్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 09-11-2025 ఉదయం 6:00 నుండి 24-11-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 09-11-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 24-11-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు



ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 BNS, సెక్షన్ 70(A), 70(B) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

**– కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో సామూహిక వందేమాతరం గేయాలపన**

మేకార్తి దినపత్రిక నవంబర్ 07 ప్రతినిధి




దేశ స్వాతంత్ర పోరాటానికి ప్రేరణగా నిలిచి, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించిన వందేమాతరం గీతానికి 2025వ సంవత్సరంతో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా, కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మరియు స్టేషన్ సిబ్బంది వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ గారు 1875వ సంవత్సరంలో రచించిన ఈ చారిత్రక గీతం స్వాతంత్ర ఉద్యమ కాలంలో లక్షలాది మంది పోరాట స్ఫూర్తిని రగిల్చింది. ఈ ఘనమైన సందర్భాన్ని పురస్కరించుకుని, కోనరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది దేశభక్తిని చాటుతూ ఈ గీతాన్ని భక్తి శ్రద్ధలతో ఆలపించారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని మరింత పెంపొందించింది.

# వందేమాతరం గేయాలపన





**– భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో దేశంలోని అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల ప్రజలను ఏకం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

**– ప్రభుత్వ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక నవంబర్ 07 సిద్దిపేట ప్రతినిధి

వందేమాతర గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశంలోని ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలిస్తున్న సమయంలో 150 సంవత్సరాల క్రితం దేశంలోని కవులందరూ ప్రజలను ఏకం చేసే అనేక ప్రయత్నాలను చేశారు. దానిలో భాగంగా బంకించంద్ర చటర్జీ బెంగాలీలో ఆనందమట్ గ్రంథంలో వందేమాతరం గీతాన్ని రచించడం జరిగిందని అన్నారు. మనము భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి భారత్ దేశాన్ని కూడా మాతగా భావిస్తూ వందేమాతరం గీతాన్ని దేశ ప్రజలను ఐక్యం చేయడానికి రచించారని అన్నారు. వందేమాతర గీతం ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ఏకం చేసి ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు ఉండి పశ్చిమ వరకు దేశాన్ని సమైక్యం చేయడానికి ఎంత దూరం పడిందని, బెంగాల్ విభజన సమయంలో జరిగిన వందేమాతరం ఉద్యమంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలోని క్విట్ ఇండియా, దండి యాత్ర తదితర అన్ని ఉద్యమాలలో ఒక ముఖ్య నినాదం గా వందేమాతరం నిలిచిందని అన్నారు. మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావాన్ని మనందరిలో కలుగజేస్తూ స్ఫూర్తి నింపిన వందేమాతరం గీత ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుతూ దాన్ని రచించిన బంకించంద్ర చటర్జీనీ స్మరిస్తూ భవిష్యత్తు తరాలు వందేమాతరం గీతం గొప్ప తనాన్ని ఎప్పటికీ స్మరించేలా అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు.పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# పంట పొలంలో ప్రమాదవశాత్తు కింద పడి రైతు మృతి.

మేకార్తి దినపత్రిక నవంబర్ 07ం గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరంకు గ్రామానికి చెందిన ధ్యానబోయిన ఇజ్జయ్య (65) రైతు చేను వద్ద ఆకస్మాత్తుగ కింద పడి హటన్మరణం చెందాడు. ఎకరం పొలంలో సాగు చేసిన వరి పంట ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేల వాలింది. పంట చేతి కి వస్తుందో లేదో అంటూ దిగులు చెంది న రైతు పంట చేనులో ఒక్కసారిగా కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ఓటర్ల జాబితా తయారీపై రాజకీయ పార్టీలకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

మేకార్తి దినపత్రిక నవంబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ జిల్లాలో ఓటర్ సర్వే కొరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఎలెక్టోరల్ రూపొందించడం కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం ప్రజాస్వామ్యం లో ఓటర్ లిస్ట్ అత్యంత పారదర్శకంగా తయారుచేయడానికి నియోజకవర్గం వారిగా ఒక్కో రాజకీయ పార్టీ నుండి బిఎల్ఏస్ ను అపాయింట్ చెయ్యాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ వారిగా ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్లు, షిప్టెడ్ ఓటర్లు, డెత్ ఓటర్ల లిస్ట్ లను ప్రభుత్వ బి ఎల్ ఓ, రాజకీయ పార్టీల బిఎల్ఏస్ లు కలిసి ఓటర్ లిస్ట్ తయారు చేసి సంబంధిత ఏఈఅర్ఓ లేదా ఈఅర్ఓకీ అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఏంఐఎం, సిపిఎం, వైఎస్ఆర్ సీపీ, వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించింది.

**– కూతుర్ల భవిష్యత్తుకు భరోసా.**

**– గ్రామస్తులు మరియు స్నేహితుల ఉదారత.**

**– సుకన్య సమృద్ధి యోజన కింద 1.07 లక్షలు డిపాజిట్.**

మేకార్తి దినపత్రిక నవంబర్ 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



??వేచరేణి గ్రామంలో మానవత్వం వెల్లివిరిసింది. నాలుగు నెలల క్రితం కరెంట్ షాక్ కారణంగా అకాల మరణం చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది ఎండి. మోహీన్ పాషా కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామ ప్రజలు, ఆయన స్నేహితులు ఉదారంగా ముందుకు వచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి, ముఖ్యంగా ఆయన ఇద్దరు కూతుళ్ల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించారు.వివరాల్లోకి వెళితే, విధి నిర్వహణలో ఉండగా మోహీన్ పాషా మరణించడం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న వేచరేణి గ్రామ ప్రజలు తమ వంతుగా 81,300 విరాళంగా సేకరించారు. దీనికి తోడు, మోహీన్ పాషాతో కలిసి చదువుకున్న (2008-2009 ఎస్సెస్సీ బ్యాచ్) స్నేహితులు మరో 26,000 సమీకరించారు. ఇలా సేకరించిన మొత్తం 1,07,300 రూపాయలను, మోహీన్ పాషా కూతుర్ల బంగారు భవిష్యత్తు కోసం స్థానిక పోస్ట్ ఆఫీసులో "సుకన్య సమృద్ధి యోజన" పథకం కింద డిపాజిట్ చేశారు. ఈ పథకం ద్వారా లభించే మెరుగైన వడ్డీ, పన్ను ప్రయోజనాలు వారి చదువులకు, భవిష్యత్ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఎర్రవల్లి రాజు మాట్లాడుతూ, "మోహీన్ పాషా మరణం దురదృష్టకరం. ఆయన లేని లోటు తీర్చలేనిది. ఈ కష్టకాలంలో ఆయన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడం మనందరి బాధ్యత. స్పందించి విరాళాలు అందించిన గ్రామస్తులకు, స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు," అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మ్యాన్ గుంటి నర్సింలు, గ్రామ పెద్దలు మరియు స్నేహితులు తౌట బాలరాజు, పర్వాటకం మాధవ రెడ్డి, ఏనుగుల లక్ష్మీ నర్సయ్య, ఏనుగుల మల్లయ్య, బుద్ధి చంద్రయ్యా, మెర్గోజు వెంకటేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఆపద సమయంలో తోటివారికి అండగా నిలిచిన గ్రామస్తుల సేవాగుణాన్ని పలువురు అభినందించారు.

# ప్రమాదాలు జరుగుతే పట్టించుకోరా ఇంతేనా

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇది పద రా బ్రిడ్జి పరిస్థితి వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలి**

మేకార్తి దినపత్రిక నవంబర్ 7




ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పది రా బ్రిడ్జి పై అతిపెద్ద గొయ్య ఏర్పడింది ప్రమాదంగా ఉందని తెలుసుకొని వెంటనే ఈ యొక్క సమస్యను అధికారులు పనులు చేపట్టాలని వాహనాదారులు బ్రిడ్జిపై కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి కావడంతో ఈ బ్రిడ్జిపైనే వందలాది వాహనాలు లారీలు ఇసుక ట్రాక్టర్లు బస్సులు ద్విచక్ర వాహనాలు రాకపోకలు కొనసాగుతాయి బ్రిడ్జిపై ఏర్పడ్డ కొయ్యతో ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యులు అని మండలవాసులు వివిధ పార్టీ ల ప్రజా ప్రతినిధులు ప్రశ్నిస్తూ న్నారు ఏం జరిగినా చోద్యం చూస్తున్నారు కనీసం స్పందన లేకుండా పోతుందని భారీ ప్రమాదం జరుగుతే గాని పట్టించుకోరేమోనని అధికారులు ఘటన చోటును పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల వాసులు కోరుతున్నారు

# ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధన

మేకార్తి దినపత్రిక నవంబర్ 07 ప్రతినిధి

బీసీ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయడం జరుగుతుందని ముస్తాబాద్ లో జరిగిన బిసి జేఏసీ సమావేశంలో వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపి 16-11-2025 ఆదివారం రోజున ముస్తాబాద్ మండల జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసారు మండలం లో గ్రామంలో ఉన్న కుల సంఘాల నాయకులు బీసీ రాజకీయ పార్టీ ల నాయకులు మేధావులు అందరు 16-11-2025 ఆదివారం జరిగే కార్యమము విజయవంతం చేయగలరు మనవి



# వందేమాతరం గేయాలపన

**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**





**మేకార్తి దినపత్రిక నవంబర్ 07 రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై, గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గేయాలపన

**- హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 07 సిరిసిల్ల ప్రతినిధి**

దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించాడం జరిగింది.వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఇన్స్పెక్టర్ లు రవి, నాగేశ్వరరావు , మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, రాజు,సాయి కిరణ్,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు.

# లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడిన ఆసిఫాబాద్ పౌర సరఫరాల అధికారులు

**మేకార్తి దినపత్రిక నవంబర్07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్లందమ్మ.**



ఆసిఫాబాద్ :ఫిర్యాదుదారునికి చెందిన లారీలలో లోడ్ చేయబడిన పిడిఎస్ బియ్యాన్ని అతని గోదాం నుండి ఆసిఫాబాద్‌లోని పౌర సరఫరాల గోదాముకు రవాణా చేసేందుకు రూ. 75,000/- లంచం స్వీకరిస్తూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారి బృందాలకు పట్టుబడ్డారు.లంచం తీసుకున్న అధికారులు ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల కార్యాలయ మేనేజర్ గురుబెల్లి వెంకట్ నర్సింహారావు,అలాగే సాంకేతిక సహాయకుడు (పౌరుగు సేవలు) కొత్తగొల్ల మణికాంత్.ఫిర్యాదుదారుని ఫిర్యాదుతో ఏర్పాటైన ఉచ్చు ఆపరేషన్‌లో,లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న వేళ ఈ ఇద్దరినీ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం..

**నూరు మసీద్ వద్ద ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలసి ప్రచారం చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 07 హైదరాబాద్**



ఈ నెల 11 తేదీన జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ గెలిపించాలి..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించండి..ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా, యువతకు అవకాశాలు లభించేలా, జూబ్లీహిల్స్ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగేలా నవీన్ యాదవ్ విజయమే మార్గం నవీన్ యాదవ్ చాలా సంవత్సరాలుగా పేదలకు సహాయ కార్యక్రమాలు చేస్తున్నారు ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టం చేసింది దళిత ,బడుగు బలహీన వర్గాలు మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్న..మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి నవీన్ యాదవ్ ను గెలిపించండి..

# వందేమాతరం గీతంకు 150 సంవత్సరాలు

**- ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన అద్భుతమైన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతర%శీ% సామూహిక గీతాలాపన కార్యక్రమం తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సిద్దిపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమం కి పోలీస్ కమీషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో వందేమాతరం గీతాలాపన ఆలపించారు .పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశభక్తి అంటే ప్రతి పౌరుడు తన పని తాను సక్రమంగా క్రమశిక్షణతో ఎవరికీ ఎలాంటి ఆటంకం కలగకుండా చేయడం కూడా దేశభక్తి. ఒక రైతు పంట పండించి ప్రజలకి అన్న అందిస్తాడు, ఒక స్టూడెంట్ క్రమశిక్షణతో ఉండి చదువు నేర్చుకోవాడం, ఉపాధ్యాయులు కూడా తమ విధులు సక్రమంగా నిర్వర్తించి






విద్యార్థులకు మంచిని నేర్పాడం , ఒక ఆటో డ్రైవర్ నిజాయితీగా చార్జ్ చేస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థలానికి చేర్చాలి, ఎవరైనా తెలియని వ్యక్తులు మర్చిపోయిన వస్తువులను తీసుకోకుండా తిరిగి అప్పచెప్పే గుణం కలిగి ఉండాలి, అదేవిధంగా పోలీసు వారు నిజాయితీగా విధులు నిర్వర్తించాలి , ఏ శాఖలోని వారు వారి కర్తవ్యాన్ని నియమాలు పాటించి పూర్తి చేయడం కూడా దేశభక్తి. అందరూ దేశభక్తి అని దేశ సరిహద్దుకి వెళ్లి యుద్ధం చేయాలనే కాదు,, ఎవరి కర్తవ్యం వారు నిజాయితీగా నిలబెట్టుకోవడం కూడా దేశభక్తే.. !!! ఆన్లైన్లో మోసపూరితమైన సైబర్ నేరాలు గురైనప్పుడు వెంటనే 1930 కి , సమాజంలో ఎలాంటి నేరం చూసిన వెంటనే డయల్100 కి కాల్ చేయాలని సూచించారు.

# ప్రగతి విద్యానికేతన్ లో మత్తు పదార్థాల గురించి అవగాహన చేర్యాల ఎస్ఐ నవీన్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండలం ప్రగతి విద్యానికేతన్, ముత్యాల విద్యార్థిని విద్యార్థులకు , మైనర్ డ్రైవింగ్ గురించి, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి, అవగాహన కల్పించిన చేర్యాల ఎస్ఐ నవీన్, మరియు హుస్నాబాద్ షీటీమ్ బృందం.గుర్తుతెలియని అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు.చేర్యాల ఎస్ఐ నవీన్, మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మాసపోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, చైన్ స్నాచింగ్ గురించి అవగాహన కల్పించారూ , చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు, పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు., మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్ , హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న , కానిస్టేబుళ్లు కృష్ణ, బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**- బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులులి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 07 ముస్తాబాద్**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా వరుణుడు కరుణించక ధాన్యము మొలకెత్తే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శు క్రవారం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు వాతావరణం లో వస్తున్న మార్పులు అకాల వర్షం రైతన్నను ఆగమాగం చేస్తుందని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యము నెల రోజులు గడుస్తున్నా తేమ శాతం రావడం లేదని వారు పేర్కొన్నారు శ్రమించి పండించిన ధాన్యము కొనుగోలు కేంద్రాల్లో వర్షాలకు మొలకెత్తుతున్నాయని అధికారులు స్పందించి దాన్యము వెనువెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వము వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నామని గొప్పలు చెప్పిన ఆచరణలో అమలు చేయడం లేదని అన్నారు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉల్లి మల్లేష్ యాదవ్ నాయకులు శీలం స్వామి చెవుల మల్లేష్ యాదవ్ గూడూరు భరత్ పూస బాలయ్య పడిగే ఆంజనేయులుడిగే ఆంజనేయులుకనకయ్య టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష





**- సీఎంఆర్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి**

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 07 సిరిసిల్ల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాముహిక వందేమాతరం గేయాలపన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 07 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి**

ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ డి శ్రీనివాస్ గౌడ్ ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో మన భారత జాతీయ గేయం "వందేమాతరం రచయిత శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సిఐ బి.శ్రీనివాస్ గౌడ్ ఎస్సై కే.రాహుల్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు హుస్నాబాద్ విద్యార్థులు

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**







ఈ నెల 7 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నారాయణపేట్ జిల్లా కోసిగీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న 69 వ పాఠశాల క్రీడా సమాఖ్య 17 సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్ వాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర ) హుస్నాబాద్ విద్యార్థులు గౌరవేణి రిశ్వంత్ 10 వ తరగతి మరియు ఎండి సానియా 10వ తరగతి విద్యార్థిని లు ఇద్దరు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల పిడి ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు. సెప్టెంబర్ 16వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ఈ క్రీడాకారులు చూపిన ప్రతిని బట్టి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వాసుదేవా రెడ్డి క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని అభినందించారు, సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడేమ్ లింగమూర్తి గారు ఎంఈఓ బండారి మనీలా గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కబడ్డీ కోచ్ కృష్ణ అభినందనలు తెలియజేశారు .

# 50 శాతం రిజర్వేషన్లతో 'లోకల్ ఫైట్' వచ్చే నెలలోనే ముహూర్తం

**వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఇందుకనుగుణంగా కసరత్తును వేగవంతం చేసింది**

**మేకార్తి దినపత్రిక ప్రతినిధి 07**



ఇందులో భాగంగానే ఈ నెల 12న కేబినెట్సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో హైకోర్టు సూచించిన విధంగా 50 శాతం రిజర్వేషన్‌లతో ఎన్నికలకు వెళ్లాలని మంత్రివర్గ భేటీలో అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని ఇప్పటికే హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా లాభం లేకుండా పోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం చెప్పడంతో ప్రభుత్వానికి మరో మార్గం లేకుండా పోయింది. దీంతో 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్థితి నెలకొన్నది.

**ఎన్నికల సంఘంపై పిటిషన్**

రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానం ఆదేశాలను రాష్ట్ర ఎన్నికల సంఘం పాటించడం లేదంటూ హైకోర్టులో పిటిషన్దాఖలైంది. కానీ, అంతకు ముందే ప్రభుత్వానికి ఎన్నికల సంఘం లేఖ రాసింది. కోర్టు సూచించిన విధంగా తమకు రిజర్వేషన్ల జాబితా అందించాలని అందులో పేర్కొంది. కానీ, ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. దీంతో సర్కారు డెసిషన్ కోసం ఎన్నికల కమిషన్ ఎదురు చూస్తున్నది.

**నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగియగానే 12న కేబినెట్సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాత విధానంలో (50 శాతం రిజర్వేషన్లతో) ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోబోతున్నదని అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేబినెట్తీర్మానం అనంతరం పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్లను మరోసారి కలెక్టర్ ద్వారా ఖరారు చేయనున్నది. అనంతరం ఆ జాబితా ఎన్నికల సంఘానికి అందిస్తారు. ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ఎలక్షన్ షెడ్యూల్ విడుదలయ్యేలా కసరత్తు జరుగుతున్నది. ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ సిద్ధంగా ఉన్నందునా.. రిజర్వేషన్లు ఖరారు చేస్తే వెంటనే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో వచ్చే నెలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో ఉన్నట్టు సమాచారం. పార్టీ కేడర్ నుంచి ఒత్తిడి, కేంద్రం నుంచి నిధులు ఇలా అనేక విషయాలతో ఎన్నికలు ముడిపడి ఉన్నాయని మెజార్టీ మంత్రులు, ముఖ్యనాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు జరగాల్సిన కేబినెట్ భేటీని 12వ తేదీకి వాయిదా వేసినట్టు సమాచారం. చట్టప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాకుంటే పార్టీ పరంగా అమలు చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది.

# మరో ఆర్టీసీ బస్సు ప్రమాదం

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



వరంగల్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై, ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔషాపూర్ వద్ద, కారును ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి అవతలివైపు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు పక్కనే ఉన్న రైలింగ్ ఢీకొట్టి ఆగిపోయిన బస్సు, సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికులు

# సింగరేణిలో 12న మెగా జాబ్ మేళా

**- యువత సద్వినియోగం చేసుకోవాలి**
**- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి**
**- విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి**
**- హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి**
**- కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



కొత్తగూడెం నవంబర్ 6( ):: సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఓ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు.

# జిల్లా ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష

**- జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం కామన్ రివ్యూ మిషన్ బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కింద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది.ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డా. గురిందర్ బీర్ సింగ్ అడ్వైజర్ సీపీసీ పిఎచ్సీ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా%-%శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ,వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది.సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి (జీజీఎచ్ ) కొత్తగూడెం, ఎంసీఎచ్ ఈ.రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సిహెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజారా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది. బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ కార్తీకమాస దీపోత్సవం

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో గురువారం నాడు కార్తీక మాస దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో ప్రజలకు మరియు ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాన్ని వివిధ రకాలైన ఉత్సవాల పేరిట జరుపుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. కార్తీక మాసంలో చన్నీటి స్నానం, శాఖాహార భోజనం, పోషకాలతో కూడిన ఉసిరికాయను సేవించడం, ఉసిరి మరియు తులసి మొక్కలు నాటడం మొదలగునవి జరుపుకుంటారని తెలుపుతూ ఇవన్నీ కూడా ఆరోగ్యానికి కారణం అవుతాయని తెలిపారు. చలికాలంలో వచ్చే అనేక రోగాలను ఉసిరికాయను తినడం ద్వారా తొలగించుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు రంగవల్లులలో దీపాలను పెట్టి చేసిన అలంకరణ పలువురుని ఆకర్షించింది. విద్యార్థులంతా కళాశాల ప్రాంగణంలో ఉసిరి మొక్కలు నాటడం జరిగింది.

# బస్సు ప్రమాద బాధిత సేవల్లో 108 సిబ్బంది సేవలు భేష్

**- 108 అంబులెన్స్ సిబ్బందిని అభినందించిన 108 మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్.**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**




రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు వైద్య సేవలు అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన కరీంనగర్ జిల్లా 108 సిబ్బందిని కరీంనగర్ 108 మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ప్రభుత్వ హాస్పిటల్ లో అంబులెన్స్ సిబ్బందిని కలిసి వారిని అభినందించారు. మంగళవారం రోజు ఉదయం తిమ్మాపూర్ మండలం రేణిగుంట దగ్గర జరిగినటువంటి బస్సు మరియు ట్రాక్టర్ యాక్సిడెంట్లో వెంటనే స్పందించిన 5 అంబులెన్స్ లలో సుమారుగా 25 మందిని సురక్షితంగా తరలించిన ఐదు అంబులెన్సుల సిబ్బందిని అభినందించారు. అత్యవసర పరిస్థితులలో 108 సిబ్బంది పాత్ర చాలా కీలకమైనది అని అన్నారు . గత వారం రోజులుగా జరుగుతున్నటువంటి రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నందున ముందు కూడా జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ రెండు నెలలు ఆస్తమా మరియు గుండెకు సంబంధించిన కేసులు ఎక్కువగా ఉంటాయని ఆయన అంచనా వేసి అంబులెన్స్ లో ఆక్సిజన్ అనేది ఉండే విధంగా చూసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు తీవ్రంగా గాయపడిన వ్యక్తులకు ప్రథమ చికిత్స తప్పకుండా అంబులెన్స్ లో ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ, అనారోగ్య బాధిత దళిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- అల్లం బాలకిషోర్ రెడ్డి సాయంతో సేవా మానవత చాటిన కాంగ్రెస్ నాయకులు**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



గీసుకొండ గ్రామానికి చెందిన సారంపల్లి గోపాల్ రెడ్డి మరణించారని తెలుసుకొని ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన దౌడు రఘు (S/O ఎల్లస్వామి) బ్రెయిన్ సర్జరీ కారణంగా అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని ప్రజా సేవకుడు, పేదల మిత్రుడు అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి రూ.5,000/-, అనారోగ్యంతో ఉన్న రఘుకి రూ.5,000/- చొప్పున మొత్తం రూ.10,000/- నగదు సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగొని రాజ్‌కుమార్, అల్లం మర్రెడ్డి, రడం భరత్, పిఎసిఎస్ రడం శ్రీధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు, కోల కుమారస్వామి, మేకల యాకుబ్, పొగాకు భిక్షపతి, దొనికేల రాములు, రామా కుమారస్వామి, రాగిరి రాజేందర్, మంద అనిల్, ఎండీ షరీఫ్, కోట ఐలయ్య, దౌడు రాంబాబు, మేకల బాబు, సరంపెల్లి రాజిరెడ్డి, చాపర్తి రాజు, దౌడు ఉప్పలయ్య, మేకల దయాకర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అల్లం బాలకిషోర్ రెడ్డి సేవా తత్వాన్ని ప్రశంసిస్తూ ఆయన పేదల పట్ల చూపుతున్న మానవతా దృక్పథాన్ని అభినందించారు.

# డాక్టర్ సంపత్ బెనర్జీ శ్రీ రమ్య వివాహ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తున్న పులి సంపత్ బెనర్జీ వివాహ వేడుక లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తదుపరి కూటమి నేతలతో కలిసి సంపత్ బెనర్జీ శ్రీ రమ్య దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ చైర్మన్ కోగంటి బాబు ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తెదేపా సీనియర్ నాయకుడు కొండూరు వెంకట్రావు పాల్గొన్నరు

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం

**- భయాందోళనలో విద్యార్థులు**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



పుల్కల్ మండలం పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కార్తీక పౌర్ణమి రోజు క్షుద్ర పూజల సంఘటన కలకలం సృష్టించింది. పాఠశాల ప్రాంగణంలో మూడు విడి ప్రదేశాలలో కుంకుమ, పసుపు, నిమ్మకాయలతో కూడిన పూజా సామాగ్రి, దిష్టిబొమ్మలు కనబడటంతో విద్యార్థులు మరియు గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పూజా సామగ్రిని చూసి ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వగా, ఈ సమాచారం గ్రామంలో వ్యాపించి ప్రజలు హఠాత్తుగా పాఠశాలకు చేరుకున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన తర్వాత, గ్రామస్తులు పాఠశాల ఆవరణలో ఇలాంటి పూజలు జరగడం పట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# పని హక్కును... కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం.

**- హామీ కొల్పోతున్న.... ఉపాధి కూలీలు**

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన తగ్గడం వలన పేదలు వందల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని హక్కుగా పొందాల్సిన ఉపాధిని హామీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని గురువారం నాడు గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అగ్రహన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల కూలీలకు 12 కోట్ల కూలీ దినాలను ఇవ్వాల్సిన ప్రభుత్వం 6 కోట్ల పని దినాలను మాత్రమే ఇచ్చి మెట్ట మెదటి సారిగా రాజ్యాంగ బద్దంగా కూలీలకు అందాల్సిన ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా కాలరాస్తుందన్నారు. 6 కోట్ల మంది కూలీలకు పనులు కల్పించి నిధులు విడుదల చేసి 100 రొజుల పనిని హక్కుగా కల్పించాలన్నారు. ఏప్రెల్ నుండి సెప్టెంబర్ వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం పని దినాలు తగ్గాయన్నారు. ఉపాధి కూలీలకు అండగా ఉండాలని ఉపాధి హామీ చట్టాన్ని తీసుకవచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుడా కూలీలకు ఇంత పెద్ద ఎత్తున కోత విదిస్తూ కూలీల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం మిదా కొట్లాడకుండా కూలీలకు జరిగే అన్యాయంలో కాంగ్రెస్ కుడా బాగస్వామ్యం కావడం బాధ కలిగిస్తుందన్నారు. వెంటనే కూలీల తరుపున కేంద్ర ప్రభుత్వం మిదా కొట్లాడి కూలీలకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,స్వామి, దెవేందర్,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లావిద్యార్థులను ప్రోత్సహించడానికే చెకుముకి పోటీలు: డీఈవో

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా చెకుముకి పోటీలు నిర్వహించడం అభినందనీయమని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సంగారెడ్డిలోని డీఈవో కార్యాలయంలో చెకుముకి పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పోటీలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో సూచించారు.

# సిఐటియు మండల మహాసభలను విజయవంతం చేయండి.

**- కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.**

**- సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో బుగ్గ వెంకట నర్సమ్మ అధ్యక్షతనలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10 న మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగే సిఐటియు మండల మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. మండలంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికై నిరంతరం కార్మిక ఉద్యమాలు నిర్వహించేది సిఐటియు మాత్రమేనని, మండలంలో ఆశా వర్కర్లు,గ్రామ పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, నర్సరీ,పెట్రోల్ బంక్ వర్కర్స్, ఇటుక బట్టి కార్మికుల, అంగన్వాడీ,వీఓఏ,తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, కార్మిక వర్గ సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తు పోరాటాలకు ఈ మహా సభలలో కార్యాచరణ రూపొందిస్తారని, సిఐటియు మండల మహాసభలో మండలంలోని వివిధ రంగాల కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వర్క రుక్మధరావు, అన్నవరపు ఇందిరా,ఎస్కే మాస్తాన్,తేజావత్ క్రాంతి,కట్టం జ్యోతి, ఓరుగంటి శ్రీను,వగ్గేల దారయ్య,రాజేశ్వరి పాల్గొన్నారు.

# నేడు పాఠశాలల్లో సామూహిక వందేమాతరం గీత ఆలాపన: డీఈవో

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల్లో శుక్రవారం వందేమాతరం వేడుకలు నిర్వహించాలని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాలల్లో ఉదయం 10 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించాలని డీఈవో ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యా ధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు.

# విప్లవ ఉద్యమంలో అమరులకు మరణం లేదు

**- భారతదేశ విముక్తి కి ప్రజాపంథా పోరాటాలే మార్గం**

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో కామ్రేడ్ కిన్నెర ఎల్లక్క స్థూపం వద్ద ఘనంగా అమరవీరుల వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని కమలాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు నకిరకంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి, బుక్తి, విముక్తి పోరాటంలో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని,విప్లవ ఉద్యమంలో వారు జీవించి ఉంటారని,దున్నే వానికి భూములు కావాలని, దోపిడీ, రాపిడి,పీడన,అణిచివేత లేని స్వేచ్ఛగా బతికే సమాజం కావాలని,అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారాని,పిడిత ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చారాని, వారి ఆశయాలు సాధించడానికి ప్రజాపంథా పోరాటాలే మార్గం అని, ప్రపంచ దేశాలలో సామ్రాజ్య పెట్టుబడి విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తున్నాయి అని, భారతదేశంలో కూడా పెద్ద ఎత్తున్న తిరుగుబాటు వస్తున్నాయి అని,పాలక ప్రభుత్వాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయి కానీ సమస్య పరిష్కారం చేయడం లేదని, ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా సంఘాల నాయకులు మడివి నాగులు గుజ్జుల శ్రీను,గుజ్జుల పాపయ్య,బైటి భద్రయ్య,చవళ్ళ శివ, బండారు నరేందర్,మడకం ఆది పాల్గొన్నారు.

# జాతీయ సాహస శిబిరానికి 'తార' విద్యార్థిని

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



కేంద్ర యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్లోని మంచు కొండల ప్రాంతంలో జరిగే జాతీ %ప్తుఎ%య సాహస శిక్షణ శిబిరానికి సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని శ్రీవిద్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ గురువారం తెలిపారు. రాష్ట్రం నుంచి మొత్తం 20 మంది విద్యార్థులు మాత్రమే ఎంపిక కాగా, శ్రీవిద్య అందులో ఒకరు. ఈనెల 9 నుంచి 19వ తేదీ వరకు మనాలిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు.

# రైతు వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో అవినీతి అధికారి

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఓ ఏఈఓ లంచం స్వీకరిస్తూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వివరాల ప్రకారం %-% మరిపెడ మండలంలోని అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు అక్టోబర్ 14న మృతి చెందాడు. రైతు బీమా కోసం ఆయన కుమారుడు గత నెల 30వ తేదీన అవసరమైన పత్రాలతో మరిపెడ వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా అనేపురం క్లస్టర్ ఏ ఈ ఓ గాడి పల్లి సందీప్, బీమా పనుల కోసం రూ. 20 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధిత రైతు కుమారుడు వెంటనే వరంగల్ ఏసీబీ అధికారులను సంప్రదించగా, గురువారం మరిపెడ కేంద్రంలోని జేజే బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా రూ. 10 వేల లంచం స్వీకరిస్తున్న సందీప్ను ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. విషయంపై పూర్తి విచారణ అనంతరం సందీప్ను వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్లు రాజు, శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు గురైతే ఇలా చేయండి'

**మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి**

విద్యార్థులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సంగా %ప్తుఎ%రెడ్డి మండలం పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెల్ ఫోన్లలో వచ్చే ఏపీకే ఫైల్స్ను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి https://www.cybercrime.gov.in వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు.

# సెయింట్ మేరీ పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్సీ



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్ పో ను సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ సెయింట్ మేరీ పాఠశాల 2001 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు . సైన్స్ ఎక్స్ పో సందర్భంగా విద్యార్థులు అన్ని సబ్జెక్టుల పైన ప్రాజెక్టులను తయారు చేసి వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీయడం అభినందనీయమన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2001 సంవత్సరంలోఈ పాఠశాల 260 మందితో గ్రామీణ ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో విద్యార్థుల విద్యనాబోధన చేస్తూ 25 సంవత్సరాల కాలంలో 2600 మంది విద్యార్థులతో నేడు సిల్వర్ జూబ్లీ జరుపుకోవడం అభినందనీయమన్నారు. విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యజమాన్యం విద్యార్థులకు బోధన విధానంలో మార్పులు చేస్తూ మంచి విద్యను అందిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చూసి విద్యార్థులను అభినందించారు. మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభను వెలికి తీయడమే ఉపాధ్యాయుల బాధ్యత అని తెలియజేస్తూ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అంతకుముందు పాఠశాల యాజమాన్యం మధ్యలో హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ఎక్స్ పో ను విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి, డైరెక్టర్ థామస్ రెడ్డి , ట్రస్మ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్స్ రాయప్ప, విజయ్ పాల్ రెడ్డి, వివిధ పాఠశాల కరస్పాండెంట్లు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మ్యాచర్ పేరుతో మక్కల కోనుగాలును ఆటంకం కలిగించోద్దు.

- మక్క రైతులకు లభించని మద్దతు ధర.
- దళారులకు తక్కువ ధరకే విక్రయాలు.
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లభించక,మ్యాచర్ పేరుతో మక్కల కొనుగోలుకు అధిజారులు ఇబ్బందులు పెడుతున్నారని గురువారం నాడు గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో మక్కజోన్న రైతులతో మాట్లాడిన సందర్బంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వానికి తెలిపారు.
ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్న పంట కోతలు ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా గ్రామాలలో మక్కల కొనుగోలు పక్రియ ముందుకు సాగకపోవడం వలన దళారులకు తక్కువ ధరకే మక్కలను అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గత ఏడాది మక్కల మద్దతు ధర క్వింటాలుకు 2,225 రూపాయలు ఉండగా ఈసారి మరో 175 రూపాయలు పెంచి 2,400 రూపాయలు గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. బహిరంగ మార్కెట్ లో మద్దతు ధరకన్నా తక్కువ ధరకే వ్యాపారులు మక్కలను కొనుగోలు చేస్తున్నారు. 1,800 నుంచి 2,100 రూపాయలు క్వింటాలుకు చెల్లిస్తున్నారన్నారు.ఒక వైపు వర్షాలు పడే అవకాశమున్నందున మ్యాచర్ ను పరిగణలోకి తీసుకొకుండా మక్కలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు దశరథం,రాజు, సావిత్రి,సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమం అంత త్యాగాల అడుగుజాడలే

- అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమర సంకేతాలవుదాం
- మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
మండల పరిధిలోని ఏనుగప్పయ్య నగర్ గ్రామంలో గురువారం జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని కమ్యూనిస్టు ఉద్యమం విప్లవోద్యమం అంతా త్యాగాలా ఆడుగుజాడలే వెలవేల మంది రక్త తర్పణలతో ఎర్రజెండాను ఎరుపెక్కించారు అని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలలో ప్రజల కోసం, ఈ దేశంలో ప్రజాతంత్ర, సోషలిస్ట్ విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారు.భారతదేశంలో వర్గ పీడన,దోపిడీ,కుల వ్యవస్థ మతాలు, మూఢ నమ్మకాలు సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన, మైండైన ప్రజాస్వామిక సమాజం రావాలని,సోషలిస్ట్ సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారు ఎంచుకున్నారు. ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని సమాజ మార్పు కోసం వెచ్చించారు.ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారు. పార్టీ అరుణ పతాకాన్ని సమర పతకంగా నిలబెట్టారు. ప్రజలను ఉద్యమశీరులుగా తీర్చిదిద్ది,ఎందరో కార్యకర్తలను ఉద్యమ కారులుగా, రాజకీయ వేత్తలుగా తీర్చిదిద్దింది ముందుకు నడిపించారు. నిర్బంధాలను,కుట్ర కేసులను,ప్రభుత్వ,పోలీసు,భూస్వామ్య,పెట్టుబడిదారీ వర్గాలను దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు.రైతు,కూలీ,కార్మిక,విద్యార్థి,వ ుహిళా,యువజ,మేదో రంగాలలో కృషిచేసి ఎందరినో రాజకీయ సిద్ధాంత శీరులుగా తీర్చిదిద్దారు. వారందరికీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిద్దాము వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకుపోదామని శపధం చేద్దాం, రాజకీయ, సిద్ధాంత కృషిని,ఆచరణ శీలతను మరింత మెరుగ్గా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకొనీ విప్లవ కృషిని,వారి త్యాగరీతిని ఉన్నతంగా కొనసాగిస్తామని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనది. జీవితం అత్యున్నతమైనది. తమ ప్రాణం జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారు.వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నగ్జల్బరి,దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం,గోదావరి లోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగలు చేసి,ప్రజలకు భూమిహక్కులు సాధించి పెట్టారు. ప్రజలలో సామాజిక విప్లవ చైతన్యం రగిలించారు.సమరశీలతను సమాజానికి అందించారని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు వెలకం చలమన్న,కారం వెంకటేష్,శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు,పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు నుపా సరోజిని నాయకులు ఊకే అజయ్,ఓకే నారాయణ,మడకం కోశయ్య, మడివి విజయ్,మడకం దేవా పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్





మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
కొండాపూర్ డివిజన్, శ్రీరామ్ నగర్ కాలనీలోని రామాలయం ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బిక్ష ఏర్పాటు చేసిన శ్రీకాంత్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు అందరిపై ఉంటాయన్నారు.

# సి పి విజయ్ కుమార్ ను కలిసిన దళిత సంఘాల కార్యాచరణ సమితి నాయకులు



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా సీపీ విజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చెంద్రం, బీసీ సంగం రాష్ట్ర నాయకులు తెల్జ్ రి,శ్రీనివాస్ యాదవ్ మరియు చిప్పల యాదగిరి రాష్ట్రా కార్యదర్శి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని పెండింగ్ లో ఉన్న కేసులను మీ దగ్గరకు వచ్చిన బాధితులకు సత్వరమే పరిష్కారం చేసి బాధితులకు భరోసా కల్పిస్తున్న సీపీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న గడ్డం వెంకటేష్,మెదక్ జిల్లా దళిత సంఘాల ఐక్య కన్వీనర్ ఎర్ర వృదాయరంజన్,జర్నలిస్ట్ బి.నరేష్, మర్కుక్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డా. సత్యం శ్రీరంగం



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
" టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.' కూకట్ పల్లి నియోజకవర్గం ఎన్కెఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమావేశానికి హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ మరియు సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను మర్యాద పూర్వకంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కలిసారు.

# అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో రెండేళ్ల నుంచి అసంపూర్తిగా రోడ్డు పనులు



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారి పనులు రెండేళు ుగా సాగుతున్న పూర్తి కాకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము, రాళ్లతో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతుండగా, షాపుల అద్దాలు దెబ్బతింటున్నాయి. వర్షాకాలంలో బురద, మిగతా రోజుల్లో దుమ్ముతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పరిస్థితిని పర్యవేక్షించి రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపధికనా పూర్తి చేయాలని అశ్వారావుపేట పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



మేకార్తి దినపత్రిక 07 ప్రతినిధి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం బచ్చువారి గూడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మడివి వరుణ్ మృతి చెందాడు. ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ డీ కొట్టడంతో వరుణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. యువకుడి మరణంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# శ్రీలంకలో 'పెద్ది' సందడి

రామ్‌చరణ్ తాజా చిత్రం 'పెద్ది' ఫస్ట్ గ్లింప్స్‌తోనే సినీ ప్రేమికుల్లో ఆసక్తినిరేకెత్తించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ మేకోవర్, ఆయన రగ్గ్‌డ్ లుక్స్ అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేశాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం శ్రీలంకకు పయనమైంది. అక్కడ ఓ పాటతో పాటు కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఆటకూలీగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన జాన్వీకపూర్ సందడి చేయనుంది. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

# నాకో బ్యాడ్ హాబిట్ ఉంది!



దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఏం చేసినా సంచలనమే. 'అర్జున్ రెడ్డి' 'యానిమల్' చిత్రాలతో ఫిల్మ్‌మేకింగ్, స్టోరీ ప్రజెంటేషన్ పరంగా కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆయన తాజా చిత్రాల సంగతులతో పాటు కొత్త పోస్టర్స్ అభిమానుల్ని అలరించాయి. సౌండ్‌స్టోరీ పేరుతో 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన ఓ ఆడియో క్లిప్‌ని రిలీజ్ చేశారు. ఇందులో కేవలం సంభాషణల ద్వారానే కథాంశం గురించి బేసిక్ డిటేయిల్స్ అందించే ప్రయత్నం చేశారు. ప్రభాస్, ప్రకాష్‌రాజ్ మధ్య చోటుచేసుకునే ఇంటెన్స్ డైలాగ్ వార్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఆడియో క్లిప్‌లోని సంభాషణలను బట్టి ఈ సినిమాలో ప్రభాస్ ఐపీఎస్ ఆఫీసర్ అని అర్థమవుతున్నది. అయితే ప్రవర్తన సరిగ్గా లేదనే కారణంతో రిమాండ్ ఖైదీగా జైలుకి వెళ్తాడు. అక్కడ సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రకాష్‌రాజ్..ప్రభాస్‌ని ఖైదీ డ్రెస్‌ను ధరించమని ఆదేశిస్తాడు. అందుకు తిరస్కరించిన ప్రభాస్ 'డియర్ సూపరింటెండెంట్ సార్.. చిన్నప్పటి నుంచి నాకో చెడ్డ అలవాటు ఉంది. రైట్ ఫ్రమ్ మై చైల్డ్‌వుడ్.. ఐ హ్యావ్ ఏ బ్యాడ్ హాబిట్' అని చెప్పడం హైలైట్‌గా నిలిచింది. ఈ డైలాగ్‌ని బట్టి ప్రభాస్ క్యారెక్టర్ ధిక్కార స్వభావంతో ఉండబోతున్నదని అర్థమవుతున్నది. సినిమా గ్లింప్స్‌ని ఆడియో ద్వారా తెలియజేయడం ఇదే ప్రథమమని.. సరికొత్త ప్రయోగమిదని అంటున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి కథానాయికగా నటిస్తున్నది. ఈ పాన్ ఇండియా చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది.



# టిల్లుకి సూపర్ పవర్స్ వస్తే?



'తెలుసు కదా' సినిమాతో ఈ దీపావళికి గట్టిగానే సందడి చేశారు సిద్ధు జొన్నలగడ్డ. ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమా 'బ్యాడాస్' 'ఇఫ్ మిడిల్ ఫింగర్ వాజ్ ఏ మ్యాన్' అనేది ఉపశీర్షిక. ఈ బోల్డ్ టైటిల్ ఇప్పటికే చర్చనీయాంశమైంది. అయితే కథ చాలా బావుంటుందనీ, ఇది ఓ నటుడి ప్రయాణమనీ, ఇందులో తండ్రీకొడుకుల ఎమోషన్ అద్భుతంగా ఉంటుందని, ఈ టైటిల్ పెట్టడానికి బలమైన కారణమే ఉందని మేకర్స్ చెబుతున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత సిద్ధూ చేయాల్సిన 'కోహినూర్' సినిమా ప్రస్తుతానికి పక్కకు జరగడంతో 'టిల్లూ క్యూబ్' ఇప్పుడు చర్చల్లోకి వచ్చింది. సిద్ధు జొన్నలగడ్డకు గుర్తింపు తెచ్చిన పాత్ర 'టిల్లు'. ప్రేక్షకులు కూడా ఆ పాత్రను బాగా ఇష్టపడ్డారు. అందుకే డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. సిద్ధు మళ్లీ 'టిల్లు' అవతారం ఎప్పుడు ఎత్తుతాడా?.. అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో 'బ్యాడాస్' తర్వాత 'టిల్లు క్యూబ్'ని పట్టాలెక్కించేందుకు సిద్ధు రెడీ అవుతున్నారు. దీనికి సంబంధించిన టీజర్ కూడా షూట్ చేశారని తెలుస్తోంది. టిల్లుకు సూపర్ పవర్స్ వస్తే ఎలా ఉంటుంది? అనే ఐడియాతో ఈ కథ తయారు చేశారట. ఈ ఏడాది చివర్లోగానీ, వచ్చే ఏడాది ప్రారంభంలో గానీ 'టిల్లు క్యూబ్' మొదలయ్యే అవకాశం ఉంది.

# సౌండ్ కంట్రోల్లో పెట్టుకో..

'సౌండ్ కంట్రోల్లో పెట్టుకో.. ఏ సౌండ్‌కి నవ్వుతానో.. ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలీదు కొడకా.. ఊహకు కూడా అందదూ ' శుక్రవారం విడుదలైన 'అఖండ2 : తాండవం' గ్లింప్స్‌లో బాలకృష్ణ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ ఇది. ఈ గ్లింప్స్ మొదలవ్వడమే యాక్షన్ మోడ్‌లో మొదలైంది. వందలాది రౌడీల మధ్య ఒక్కడే బాలయ్య నిలబడి ఉన్నాడు.. అందర్నీ ఒక్కడే ఒంటిచేత్తో మట్టికరిపిస్తున్నాడు. కట్ చేస్తే.. ఆ గూండా నాయకుడికి వార్నింగ్ ఇస్తూ పై డైలాగ్‌ని తనదైన ట్రస్టైల్‌లో ఎమోషనల్‌గా చెప్పేశారు బాలకృష్ణ. వార్నింగ్ ఇస్తుండగా.. వెనుక నుంచి గుర్రాలతో అటాక్ చేయబోగా.. సడెన్‌గా వెనక్కి తిరిగారు బాలయ్య. అంతే.. గుర్రాలు బెదిరిపోయాయి.. అడుగడుగునా బోయపాటి శ్రీను మేకింగ్ ట్రస్టైల్ కొట్టొచ్చినట్టు ఈ గ్లింప్స్‌లో కనిపించింది. బాలకృష్ణ వ్యక్తిత్వానికీ, ప్రవర్తనకూ అద్దంపట్టేలా డైలాగులు రాయడం డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రత్యేకత. ఈ గ్లింప్స్‌లో బాలయ్య చెప్పిన డైలాగ్ అలాగే ఉంది. ఇక తమన్ అయితే.. ఆర్.ఆర్.తో చెలరేగిపోయారు. ఏదేమైనా సినిమాపై మరింత అంచనాలు పెంచేలా ఈ గ్లింప్స్‌ని రూపొందించారు. మరో విశేషమేంటంటే.. ఈ గ్లింప్స్‌లో బాలయ్య కనిపించింది 'అఖండ సికిందర్ అఘోరా'గా కాదు. సివిల్‌లో కనిపించారు. ఈ కొత్త గెటప్‌ని కూడా ఫ్యాన్స్‌కి నచ్చేలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారు బోయపాటి. ఇందులో కూడా బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు ఈ గ్లింప్స్ చెప్పేసింది. ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానున్నది. 14రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమర్పణ: ఎం.తేజస్విని నందమూరి.

# అడవి నేపథ్యంలో ప్రేమకథ



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ'. సందీప్‌రాజ్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. అడవి నేపథ్యంలో సాగే యూనిక్ రొమాంటిక్ డ్రామా ఇది. డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి 'సయ్యారే..' అనే తొలి గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకులు యం.యం.కీరవాణి విడుదల చేశారు. కాలభైరవ ఈ పాటను స్వరపరిచారు. ఈ సందర్భంగా దర్శకుడు సందీప్‌రాజ్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో హృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో పాటు చక్కటి వినోదం కూడా ఉంటుందని అన్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ప్రేమకథా చిత్రమిదని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలిపారు. చంద్రబోస్ తన సాహిత్యంతో పాటకు ప్రాణం పోశారని, అందరు మెచ్చే వినూత్న కథాంశమిదని హీరో రోషన్ కనకాల తెలిపారు. బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కాలభైరవ, రచన-దర్శకత్వం: సందీప్‌రాజ్.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com